www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 9 నవంబర్ 2023 | 5 | కాకినాడ

అగ్ని ప్రమాద బాధితురాలికి సాయం



సాయం అందజేస్తున్న ఎంఎల్ఎ చంటిబాబు

ప్రజాశక్తి-జగ్గంపేట రూరల్

రామవరంకి చెందిన దళితపేటలో వంగలపూడి బుల్లమ్మ నివాసం ఉంటున్న పూరి పాక మంగళవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. నిరాశ్రయురాలైన బుల్లమ్మను బుధవారం జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటి బాబు పరామర్శించి తక్షణ సాయంగా రూ.10వేలు, 50 కేజీల బియ్యం అందజేశారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ బాధితురాలు బుల్లమ్మకు ప్రభుత్వ పరంగా ఉచిత గృహ నిర్మాణానికి రుణం మంజూరు చేయిస్తానని, ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలాచూస్తానన్నారు. వైసిపి సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం, సర్పంచ్ శ్రీ వత్స వాయి సత్యనారాయణ రాజు తదితరులు ఉన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలిపివేయాలి
- కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలి
- విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్

కాకినాడ జెన్‌టియుకె వద్ద విద్యార్థి సంఘాల నాయకుల నిరసన

ప్రజాశక్తి-యంత్రాంగం

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేయాలని, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని డిమాండ్‌చేస్తూ విద్యార్థి యువజన సంఘాలు బుధవారం పిలుపునిచ్చిన విద్యాసంస్థల బంద్ జిల్లా వ్యాప్తంగా విజయవంతమైంది.

కాకినాడ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ ఆపాలని అలాగే కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో కాకినాడలో బంద్ సంపూర్ణంగా జరిగింది. ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, వై.బాబి, ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి, ఎం.గంగా సూరిబాబు, పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, సిద్ధు, విద్యార్థి జెఎసి రాష్ట్ర నాయకులు బుల్లి రాజు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలన్నారు. విశాఖలో అక్కడి కార్మికులు దీక్షలు చేపట్టి 1000 రోజులు అయిన సందర్భంగా వారికి సంఘీభావం తెలియజేస్తూ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 8న బంద్‌కు పిలుపునిచ్చారు. దీనికి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు సంపూర్ణంగా బంద్ ఇచ్చారు. అలాగే విద్యార్థులు తల్లిదండ్రులు కూడా దీనికి మద్దతు తెలియజేశారు. వీరికి విద్యార్థి యువజన సంఘాల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అలాగే కేంద్రం ఇప్పటికైనా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ ఆపి కడప ఉక్కు ఫ్యాక్టరీకి నిధులు కేటాయించాలని అన్నారు. లేకుంటే విద్యార్థి యువజన సంఘాలు ఆధ్వర్యంలో మరిన్ని ఉద్యమాలు చేపడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా దోబూచులు ఆడకుండా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ పై ఒక నిర్ణయానికి రావాలని అన్నారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర కార్యదర్శి వాసుదేవ్ నగర నాయకులు జయరాం, ఆదర్శ్, రోహిత్, రాజేష్, అభిషేక్, సాహిత్ అమత, విద్యా గిరీష, సిద్ధు, పావని వర్ణిక, అనుష, కప ఎఐవైఎఫ్ నాయకులు గోనెల నాగభూషణం, నాని సూరంపూడి, సిహెచ్.అశోక్, ఎమ్. వీరబాబు, ప్రకాష్, కుర దాసు చిన్న, కె.అజయ్, పి.మధు, విద్యార్థి జెఎసి నాయకులు మురళిసాయిలు పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త బంధు పిలుపులో భాగంగా బుధవారం పట్టణంలో చేపట్టిన విద్యా సంస్థల బందు విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లాకమిటి సభ్యులు ఎ.శివ, పట్టణ నాయకులు కె.వినయ్ లు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. పట్టణంలోని పలు పాఠశాలలు బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో బాలం ప్రవీణ్, పసుపులేటి ధనుష్,వీరబాబు, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు. **రౌతులపూడి** రాష్ట్ర కేంద్రం పిలుపుమేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలను మూసి వేయించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.వరహాలు పాల్గొని ప్రసంగించారు. ప్రైవేట్ విద్యా సంస్థల నుంచి సంపూర్ణ మద్దతు లభించిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్. సతీష్. వీరబాబు, శివ, దివాకర్ మరియు విద్యార్థులు బందిలో పాల్గొన్నారు. **పిఠాపురం** విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ ఆపాలని, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ఎఐవైఎఫ్ కాకినాడ జిల్లా నాయకులు కిరణ్ లు అన్నారు. విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన బంద్‌కు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు సెలవు ప్రకటించి బంద్‌కు సహకరించారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పిఠాపురం అధ్యక్షులు బి వెంకటేష్, నాయకులు సిహెచ్ లోవరాజు, చిన్ని అయ్యప్ప, నాని, రాజేష్, ప్రకేష్, కృష్ణ, సంతోష్, మురళిలు పాల్గొన్నారు. **ఏలేశ్వరం** విద్యార్థుల సమస్యలతో పాటు వారి భవిష్యత్తు సమస్యలు పరిష్కారం కోరుతూ ఎస్ఎఫ్ఐ పిలుపుమేరకు నియోజకవర్గంలో బంద్ విజయవంతమైంది. బంద్‌లో భాగంగా ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు మూసివేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ నాయకుడు చవ్వాకుల నరసింహమూర్తి, సిఐటియు మండల కార్యదర్శి రొంగల ఈశ్వం రావు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహమూర్తి, శ్రీరామ్, వినయ్, మనోహర్, చంటిబాబు, సంతోష్, పవన్ సంతోష్ ఉన్నారు.

ఏలేశ్వరంలో నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

బంద్‌పై పోలీసుల వైఖరి అభ్యంతరకరం

ప్రజాశక్తి-కాకినాడరూరల్

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను నిరసిస్తూ, ఉక్కు పరిరక్షణ పోరాటానికి సంఘీభవంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాలు నిర్వహించిన విద్యా సంస్థలు బంద్‌కు ఆటంకాలు కలిగిస్తూ పోలీసు యంత్రాంగం నిర్వహించిన పాత్ర చాలా అభ్యంతరకరమని సిపిఎం కాకినాడ రూరల్ మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పార్టీ మండల కార్యదర్శి తిరుమలశెట్టి నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థి సంఘాలు ముందుగానే అన్ని విద్యాసంస్థలకు, సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేశాయని, ప్రశాంతంగా సాగుతున్న సమ్మెపై పోలీసు ఉక్కు పాదం మోపడం అన్యాయమన్నారు. ఉదయమే పోలీసులు విద్యాసంస్థల వద్దకు చేరుకుని సంఘ నాయకులను అడ్డుకోవడం హేయమైన చర్య అన్నారు.

స్ఫూర్తిదాయకం రష్యన్ విప్లవం

సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కాకినాడరూరల్

మానవాళికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలిచేది రష్యన్ విప్లవమని, మానవాళి విముక్తికి సోషలిజమే పరిష్కారమని సిపిఎం నేతలు అన్నారు. రష్యన్ అక్టోబర్ విప్లవం సందర్భంగా కాకినాడ రూరల్ మండలం తూరంగి అల్లూరి సీతారామరాజు నగర్ లో రష్యన్ అక్టోబర్ విప్లవం దినోత్సవ సభ సిపిఎం సీనియర్ నాయకులు చింతపల్లి అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. సభలో సిపిఎం మండల కార్యదర్శి తిరుమలశెట్టి నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు పెద్దిరెడ్డి రామకృష్ణ ముఖ్య వక్తలుగా ప్రసంగించారు. కారల్ మార్క్స్ రూపొందించిన శాస్త్రీయ సోషలిస్ట్ సిద్ధాంతాన్ని ప్రపంచంలో మొదటిసారిగా రష్యాలో లెనిన్ మహనీ యుడు విప్లవం కార్యాచరణ ద్వారా ఆచరణలో సాధించి ప్రజా రాజ్యాన్ని స్థాపించాడని కొనియాడారు. ప్రపంచ చక్రవర్తి కావాలనే దుర్బుద్ధితో రెండో ప్రపంచ యుద్ధాన్ని సృష్టించిన హిట్లర్ ను మట్టికరిపించి ప్రజావిజయాన్ని సాధించిన మహత్తర దేశం సోవియట్ రష్యా అని దాని నాయకుడు స్టాలిన్ అని వివరించారు. రష్యాలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్నంతకాలం ప్రపంచ శాంతికి విఘాతం కలగలేదని, సోవియట్ యూనియన్ అదృశ్యం కావడంతో సామ్రాజ్యవాదులకు అడ్డు అదుపు లేకుండా ప్రపంచ వినాశనానికి కారణమవుతుందని దాన్లో భాగంగానే ఇజ్రాయిల్ సంక్షోభాన్ని చూడాలని విశ్లేషించారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలన్నా, ప్రపంచ శాంతి నెలకొనాలన్నా ఒక్క సోషలిస్టు దేశాలతోనే సాధ్యమని, అటువంటి దానికి ప్రాతిపదిక అయిన మార్క్సిజాన్ని నేటి యువతరం పట్టుదలగా అధ్యయనం చేయాలన్నారు. దేశభక్తి, ప్రకృతితో మమేకం కావడం, ప్రజలను ప్రేమించడం ఒక్క మార్క్సిస్టు సిద్ధాంతంతో మాత్రమే సాధ్యమని సిద్ధాంత ప్రాముఖ్యతను వివరించారు. నేడు దేశంలో మోడీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర పాలన మనువాద సిద్ధాంతం ప్రాతిపదికగా మతాల మధ్య అగాధం పెంచి మనుషులను విభజించి రాక్షస పాలన సాగుతుందన్నారు. మతసామ రస్యాన్ని పెంపొందించడం కోసం కుల, మత, ప్రాంతీయ వర్గ వైషమ్యాలు లేని మానవ కళ్యాణానికి సోషలిస్టు చైతన్యమే సాధనమని, దాన్ని ఆయుధంగా చేసుకుని మోడీ రాక్షస పాలనను అంతమొందించాలని పిలుపు నిచ్చారు. సభలో జోగా అప్పారావు, విజయ, నరసింహమూర్తి, తటవర్తి సుబ్బా రావు, భవాని, అరుణ తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యవంతమైన జీవనానికి ప్లానింగ్ ప్రధానం

ప్రజాశక్తి-కాకినాడ

సమాజంలో సౌకర్యవంతమైన జీవనాన్ని సాగించడంలో ప్రణాళిక విభాగం పాత్ర అత్యంత కీలకమని కాకినాడ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (కౌడ) వైస్ ఛైర్మన్ కొప్పుల సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక స్మార్ట్‌సిటీ హాలులో బుధవారం టౌన్‌ప్లానింగ్, కౌడ ఆధ్వర్యంలో వరల్డ్ టౌన్ ప్లానింగ్ డే దినోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. కౌడ పీవో వి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తొలుత జ్యోతిప్రజ్వలన చేసి కేక్‌కట్ చేశారు. టౌన్ అండ్ కంట్రీప్లానింగ్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.అరుణవల్లి, కౌడ వైస్‌ఛైర్మన్ కె.సుబ్బారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాకినాడ నగరపాలక సంస్థ డిప్యూటీ సిటీప్లానర్ హరిదాసు స్వాగతోపన్యాసం చేసి అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. నగరంలోని టౌన్‌ప్లానింగ్ సర్వేయర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, బిల్డర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు రిటైర్డ్ ఉద్యోగులను సత్కరించారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి టౌన్‌ప్లానింగ్ విభాగం విశిష్టతను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిటిపిసిఒ ఎ.సత్యంమూర్తి, ఎసిపి నాగశాస్త్రులు, ఎంహెచ్ఒ డాక్టర్ ఫద్వీచరణ్, కౌడ ఎపిఒ కె.వి.కష్ణారావు, టిపిఆర్ఒ మానే కష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎడిఎఫ్ఒ సుబ్బారావు

బాణసంచా విక్రయదారులు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-కాకినాడ

దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయదారులు నిబంధనలు పాటించాలని సాలిపేట అదనపు జిల్లా అగ్నిమాపక అధికారి (ఎడిఎఫ్ఒ) వి.సుబ్బారావు తెలిపారు. సాలిపేట అగ్నిమాపక కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం కాకినాడ సాలిపేట అగ్నిమాపక కేంద్రం పరిధిలో కొనుగోలు దారుల సౌలభ్యం కొరకు నగరంలో వివిధ ప్రాంతాల్లో బాణసంచా విక్రయ కేంద్రాలు ఏర్పాటుకు అనుమతులు ఇచ్చామన్నారు. స్థానిక మెక్లారిన్ హైస్కూలు ప్రాంగణంలో 97 దుకాణాలు వుంటాయని నాలుగుదారులు ఏర్పాటు చేశామన్నారు. అలాగే జెఎన్‌టియు వద్ద 21, ఐశ్వర్య గ్రాండ్ ఖాళీ స్థలంలో 1, డిసిఎంఎస్ గొడౌన్ వద్ద 1, సర్పవరం 2, ఇంద్రపాలెం 7 బాణసంచా విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. విశాలమైన బహిరంగ ప్రదేశాల్లో రెండు దుకాణాలు మధ్య 3అడుగులు దూరం ఉండాలని, అగ్నినిరోధక పరికరాలు, ఇసుక, నీటితో కూడిన డ్రమ్ములు అమ్మకం కేంద్రాల వద్ద తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 10 నుంచి 12వరకూ మూడు రోజులు మాత్రమే విక్రయాలు సాగించాలన్నారు. దుకాణదారులు విధిగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు.

కార్టూ'నిజం'



ఆదాయం పెంచుకోవాలంటే... ఇదే మంచి అవకాశం మేడమ్...!!!

ఓటరు జాబితాల రూపకల్పనకు సహకరించాలి

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక సంక్షిప్త సవరణ -2024 కార్యక్రమం ద్వారా స్వచ్ఛమైన ఓటరు జాబితాల రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ కోరారు. బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జేసీ ఇలక్కియ గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితాల సవరణ అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతివారం జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల తో సమావేశం నిర్వహించి, ఓటరు జాబితా సవరణకు సంబంధించి మార్పు లు, చేర్పు లు, తొలగింపు, అభ్యంతరాల కొరకు అందిన దరఖాస్తుల పరిష్కార ప్రగతిని వివరించడం జరుగుతోందన్నారు. అక్టోబర్ 27 నుంచి డిసెంబర్ 9 వరకు ముసాయిదా జాబితాలపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరిస్తా మని, అందిన ధరఖాస్తులపై డిశంబరు 26వ తేదీ నాటికి పరిష్కారం పూర్తిచేసి, 2024 జనవరి 5న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగు తుంద న్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల పరిధి లో ఈ నెల 4, 5 తేదీల్లో స్పెషల్ కాంపేయిన్ డే కార్యక్రమాలను నిర్వహించామని, ఈ ప్రక్రియను డిశంబరు 2, 3 తేదీలలో మరో మారు చేపడతా మన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతి నిధులు రావూరి వెంకటేశ్వరరావు (వైసిపి), చొడిశెట్టి రమేష్ బాబు (బిజెపి), గదులు సాయి బాబా(టిడిపి), ఆకుల వెంకట రమణ (ఐఎన్‌సి), సబ్బారపు అప్పారావు (బిఎస్‌పి), అతికంశెట్టి సత్య నారాయణ రావు, కె.కృష్ణమోహన్ (ఆప్), కలె క్టరేట్ ఎన్నికలవిభాగం ఉప తహశీ ల్దారు మల్లాదిజగన్నాధం పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల అరెస్ట్‌తో కలకలం

వేట్లపాలెం పంచాయతీ కార్యాలయం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

కలకలం సృష్టించిన వేట్లపాలెం పంచాయతీలో రూ.కోట్ల నిధులు దుర్వినియోగం కేసులో ఇప్పటికే అరెస్టు చేసి కోర్టుకు పంపిన అయిదుగురికి కాకినాడ కోర్టు మేజిస్ట్రేట్ ఈ నెల 20వ తేదీ వరకూ రిమాండ్ విధించారు. తప్పించుకు తిరుగుతున్న మరో ఆరుగురి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు సిఐ కె.దుర్గాప్రసాద్ తెలిపారు. మొత్తం 11 మందిని నిందితులుగా గుర్తించగా, ఇప్పటికే ఈ కేసులో వేట్లపాలెం సర్పంచ్ చిల్లి వెంకటలక్ష్మి, ఆమె భర్త చిల్లి మోహనరావు, మాజీ సర్పంచ్ భర్త, మాజీ ఉప సర్పంచ్ వల్లూరి శ్రీనివాసరావు, పంచాయితీ జూనియర్ అసిస్టెంట్ నామ వీరాంజనేయులు, సిబ్బంది కప్పగంతుల లక్ష్మి సూర్యకళ అరెస్టు అయ్యారు. సుమారు రూ.3.46 కోట్ల అవినీతి వేట్లపాలెం పంచాయితీలో వెలుగు చూడడం సంచలనంగా మారింది. సాధారణ ఎన్నికలకు ముందు నిధుల దుర్వినియోగం బయట పడడం గమనార్హం. ఈ ఏడాది జులై 7న కాకినాడ డివిజనల్ పంచాయతీ అధికారి అమ్మాని సామర్లకోట పోలీసు స్టేషన్‌లో కలెక్టర్ ఆదేశాల మేరకు నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు చేశారు. పంచాయతీ నిధులు దుర్వినియోగం కావడంతో జిల్లా కలెక్టర్ పంచాయతీ సర్పంచ్ వెంకటలక్ష్మి చెక్ పవర్‌ను రద్దు చేసి తాత్కాలికంగా సామర్లకోట ఎంపిడిఒ డి.శ్రీలలితకు అప్పగించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ కేసులో మిగిలిన వారిని అరెస్టు చేయకుండా ఉన్నత స్థాయిలో పైరవీలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అధికార పార్టీ నాయకుల ద్వారా మిగతా వారు అరెస్టు కాకుండా ఉండేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెల్సింది.

తప్పు బిల్లులతో నిధుల దుర్వినియోగం

గత పంచాయతీ పాలనలోనూ, ప్రస్తుత పంచాయతీ పాలనలో తప్పుడు బిల్లులు సృష్టించి పంచాయతీ నిధులను స్వాహా చేసినట్టు తెలుస్తోంది. నిర్మించిన సిసి రోడ్లపైనే మళ్ళీ సిసి రోడ్లు నిర్మించినట్లు, పారిశుధ్యానికి ఉపయోగించే వాహనాలు సామగ్రిని అధిక శాతం కొనుగోలు చేసినట్టు, పంచాయతీ పరిధిలోని ఇంటి పన్నులు, కొళాయి పన్నులు వసూలు చేసి వాటిని పంచాయతీ ఖాతాలో జమ చేయకుండా స్వాహా చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆ సొమ్ముతో కాకినాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నం వంటి నగరాల్లో మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్లు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టినట్టు తెలుస్తోంది.

చెక్కులను అందజేస్తున్న దవులూరి దొరబాబు

లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు రూ.10.15 లక్షలతో సిఎం సహాయ నిధి నుంచి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు చేపట్టారు. సామర్లకోట ప్రసన్న ఆంజనేయస్వామి నగర్ లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 16 కుటుంబాలకు రూ.10.15లక్షల విలువ చేసే చెక్కులు ఆయన అందజేశారు. దొరబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, ఎంపిటిసి సభ్యులు మలకల సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైటప్:

గాడిమొగ లో రూ. 57లక్షలతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-తాళ్లరేవు

గాడిమొగ పంచాయతీ పరిధిలోని గోపాలపురం, గాడిమొగ గ్రామాల్లో సుమారు రూ.57 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు స్థానిక సర్పంచ్ కామాడి గోవలక్ష్మి బుధవారం భూమి పూజ చేశారు. ఈ పనులు చేపట్టడానికి ముందుగా గ్రామ పెద్దలు, ప్రజల సూచనలు, సలహాలు తీసుకున్నట్లు ఆమె విలేకరులకు తెలిపారు. కార్యక్రమంలో కామాడి మాతరాజు, వార్డు సభ్యులు నల్లి అనంతలక్ష్మి, పోతాబత్తుల రాము, దండుప్రోలు నాగేంద్ర, స్థానిక నాయకులు నల్లి బాలకష్ణ, పెసింగి ధర్మారావు, గంజా కాశి, ప్రసాద్, శేషారత్నం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా రూ.10 వేలు అందజేత

ప్రజాశక్తి-తాళ్ళరేవు

తాళ్లరేవు పంచాయతీ పక్షుల పుంత గ్రామానికి చెందిన లంక మాణిక్యం ఇటీవల మరణించారు. అతని కుమార్తె గంగాభవానికి రూ.10వేల వైఎస్ఆర్ బీమా తక్షణ సహాయాన్ని స్థానిక సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి, రెడ్డి బాబు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నున్న శంకర నారాయణ, వేణుగోపాల్, వెల్ఫేర్ అసిస్టెంట్ శేషారత్నం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం బుధవారం జరిగింది. వివిధ చోట్ల జరిగిన కార్యక్రమాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వివరాలు ఇవి..

తాళ్లరేవు బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం కోరంగి పంచాయతీ బూత్ నెంబర్ 220, తాళ్ళరేవు పంచాయతీ బూత్ నెంబర్ 227 లో నిర్వహించారు. ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ దాట్ల దాట్ల సుబ్బరాజు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర టిడిపి ఇచ్చిన పిలుపు మేరకు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్ ఇన్‌ఛార్జిలు, గ్రామ కమిటీలు సమిష్టిగా పనిచేసి ఈ కార్యక్రమం సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు పొన్నమండ రామలక్ష్మి, బిసి సెల్ అధ్యక్షుడు వాడ్రేవు వీరబాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జి మందాల గంగ సూర్యనారాయణ, నడింపల్లి వినోద్, యూనిట్ ఇన్‌ఛార్జి టేకుమూడి వివి.సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** బుధవారం రాత్రి సామర్లకోట పట్టణం 1వార్డులో టిడిపి అధ్యక్షుడు అడబాల కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహా శక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్ పాల్గొని కరపత్రాలు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కంటే జగదీష్ మోహన్, బడుగు శ్రీకాంత్, క్లస్టర్ ఇంఛార్జిలు, యూనిట్ ఇంఛార్జులు, బూత్ ఇంఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయ ఎఒగా మంగతాయారు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం ఎంపిడిఒ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా కె.మంగతాయారు బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎఒగా పనిచేసిన విప్పర్తి వీర సాయిబాబా ఉద్యోగోన్నతిపై పెదపూడి ఎంపిడిఒగా బదిలీపై వెళ్లారు. సామర్లకోట ఎఒగా మండపేట పంచాయతీరాజ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న మంగతాయారును ఉద్యోగోన్నతిపై నియమితులయ్యారు. ఎంపిడిఒ డి.శ్రీ లలిత, ఇఒపిఆర్‌డి క్రీ హరికృష్ణ సత్యారెడ్డి, కార్యాలయం ఉద్యోగులు సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.

సేవాకార్యక్రమాల్లో పాల్గొన్న పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ, కర్రి కుటుంబసభ్యులు

కర్రి సత్యనారాయణ సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-కాకినాడరూరల్

టిడిపి నాయకులు, సంపర నియోజకవర్గ మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా పని చేసిన కర్రి సత్యనారాయణ సేవలు చిరస్మరణీయమని మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. తిమ్మాపురంలో కర్రి సత్యనారాయణ 69 జయంతిని ఆయన తనయుడు కర్రి వెంకట రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కర్రి సత్యనారాయణ చిత్రపటానికి సతీమణి, మాజీ సర్పంచ్ కర్రి ఆదిలక్ష్మి, కుమారుడు కర్రి వెంకటరాజు దంపతులు, కుమార్తెలు సిద్ధు వెంకటలక్ష్మి, బెండా నాగలక్ష్మిలు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథులుగా పిల్లి దంపతులు పాల్గొని మాట్లాడారు. అనంతరం కర్రి వెంకట రాజు మాట్లాడుతూ మా తండ్రి కర్రి సత్యనారాయణ చూపిన మార్గంలోనే గ్రామ అభివృద్ధికి తోట్పాటునందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం సుమారు 1000 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన గ్రామానికి చెందిన యువకునికి రూ.10వేలు చెక్కు అందించారు. కార్యక్రమంలో ఛత్రాటి సాయిబాబా, చిల్లపల్లి గణపతిమాగాపు సోమన్నదొర, ఆకుల వెంకటరమణ, బత్తుల గణేష్, జవ్వాది వీరబాబు, మోటుపల్లి నాగేశ్వరరావు, పిల్లి విజయగోపాల్ జవ్వాది రాంబాబు కర్రి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బలరామపురంలో కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి -రౌతులపూడి

బలరామపురం గ్రామ సర్పంచ్‌గా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో దాసరి తాతాజీ మృతి చెందారు. ఆయన మృతికి సంఘీభావంగా యువత ఆధ్వర్యంలో బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

యుటిఎఫ్ కరప మండల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -కరప

కాకినాడ యుటిఎఫ్ హోమ్ నందు యుటిఎఫ్ నాయకులు టివిఎస్ నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కరప యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి అన్నారాం, జిల్లా అధ్యక్షుడు కెవివి.నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షుడు ఐ.ప్రసాదరావు, కె. పెద్దిరాజు, పేపకాయల రాజబాబు పాల్గొన్నారు. యుటిఎఫ్ సంఘం నూతన గౌరవ అధ్యక్షునిగా పి వి.సత్యనారాయణ, అధ్యక్షునిగా ఎలుగుబంట్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కుడుపూడి వెంకటరమణ, అసోషియేట్ మహిళా అధ్యక్షురాలుగా వాసంశెట్టి తేజ, అసోషియేట్ అధ్యక్షుడుగా యన్. సూర్య నందకుమార్, ఆర్థిక కార్యదర్శిగా నందికోళ్ళ విష్ణు మరియు కార్యదర్శులుగా వి.శ్రీనివాస్, కె. శ్రీనివాస్, పి.రాంబాబు, సుదర్శన బాబు, వీరబాబు, కెవివి.రమణ, పివివి.రమణ, అర్జున్, నూకరాజు, సోమేశ్వరరావులను ఎన్నుకోవడం జరిగింది. తదనంతరం మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.

రాష్ట్రంలో అందరికీ సిఎం జగన్ సమన్యాయం

ప్రజాశక్తి-కాకినాడరూరల్

రాష్ట్రంలో అన్ని వర్గాలను సిఎం జగన్ సమన్యాయం చేశారని కాకినాడరూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పేర్కొన్నారు. స్థానిక రమణయ్యపేట క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎపికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని గురువారం ఈ నెల9వ తేదీ నుంచి సచివాలయం స్థాయిలో ప్రారంభిస్తున్నామని చెప్పారు.గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం నుండి ప్రతి గ్రామంలో ఎవరెవరూ ఎంత లబ్ధి పొందారనే వివరాలతో డిస్ప్లే బోర్డులను సచివాలయాల వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జగనే ఎందుకు కావాలి అని ప్రజలకు చెప్పకపోతే అబద్దాల చంద్రబాబు చెప్పే మాటలు నిజమని ప్రజలు నమ్ముతారన్నారు. కాకినాడ రూరల్ లో సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభ సక్సెస్ అయ్యిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. **తాళ్లరేవు** ఈ నెల 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని తాళ్లరేవు మండలంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎం. అనుపమ తెలిపారు. మండలంలోని 10 సచివాల యాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. దీనికి సంబంధించి గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఇంజరం సచివాలయం వన్ లో ప్రారంభించనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

నేరాలు ఘోరాలు

కోట్లాట కేసులో ఇరువురికి జరిమానా

ప్రజాశక్తి -పెదపూడి

కోట్లాట కేసులో ఇరు గ్రూపులకు జరిమానా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చిందని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. కరకుదురు గ్రామంలో 2018లో సరిహద్దు విషయంలో ఎం.బ్రహ్మాజీ, వైఎస్.రావు గ్రూపుల మధ్య కోట్లాట జరిగింది. దీనిపై విచారణ అనంతరం బుధవారం కాకినాడలోని పికెసిఐ కమ్ జెఎఫ్‌సిఎం మెజిస్ట్రేట్ విఎల్ఎన్..సుందరి జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారనానరు. బ్రహ్మాజీ గ్రూపునకు రూ.10వేలు, వైఎన్.రావు గ్రూపునకు రూ.15వేలు జరిమానా విధించారన్నారు.

వ్యక్తిపై పీడీ యాక్ట్ నమోదు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని భీమోలుకు చెందిన బెజవాడ రవీంద్రపై పీడీ యాక్ట్ నమోదు చేశామని ఎస్ఇబి సిఐ డి.సుధ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టర్ కె.మాధవీలత ఉత్తర్వుల మేరకు ఈ చర్యలు చేపట్టామన్నారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మండలంలో చల్లపల్లి పంట కాలువలో బుధవారం ఉపాధి పనులు చేస్తూ అదే గ్రామానికి చెందిన కుంపట్ల రామారావు(56) గుండెపోటుకు గురై మృతి చెందాడు. విషయాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ చీకురుమిల్లి మహేష్ ఉపాధి ఎపిఒ వి.రాజామణికి సమాచారం అందించాడు. దీంతో ఎంపిడిఒ కెవి.ప్రసాద్, ఎపిఒ రాజామణి మృతదేహాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులు పరామర్శించారు.

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ప్రకటించిన నేపథ్యంలో సిఎం జగన్, ఎంఎల్ఎ పర్వతపూర్ణచంద్రప్రసాద్ చిత్రపటానికి విలేకర్లు పాలాభిషేకం చేశారు. అనంతరం ధర్మవరంలో ఎంఎల్ఎ పర్వతను కలిసి సత్కరించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎంతోకాలంగా జర్నలిస్టులు ఎదురు చూస్తున్న ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి సిఎం శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

కాకినాడరూరల్‌లో స్థానిక దినపత్రికల ప్రతినిధులు రాయవరపు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ కురసాల కన్నబాబును కలిశారు. కన్నబాబుకు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకెళ్ల శ్రీనివాస్, బి.సుకుమార్, బిందాన సురేష్, మంతెన వర్మ, బి.రమేష్,రామ్‌జీ, కోన చిన్ని, వేణుబాబు, వి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-కరప

పురుగు మందులు, విత్తనాలు, ఎరువుల డీలర్లు స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ఈ వివరాలను వ్యవసాయ అధికారులకు తప్పనిసరిగా అందించాలని వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్‌కుమార్ ఆదేశించారు. కరప మండలం పరిషత్ కార్యాలయంలో నడకుదురు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న కరప, కాజులూరు, తాళ్లరేవు, వ్యవసాయ అధికారులు, పురుగు మందులు, విత్తనాల డీలర్లలతో బుధవారం సమావేశం జరిగిందని ఎడిఎ బాబూరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి జెడి హాజరై మాట్లాడారు. అధికారులకు, వ్యవసాయ సహాయకులకు, పురుగు మందులు,విత్తనాల డీలర్లకు పలు సూచనలు చేవారు. ప్రస్తుతం తొలకరి పంట పూర్తయినందున ధాన్యం కొనుగోలుపై వ్యవసాయ సహాయకులు పూర్తి శ్రద్ధ వహించాలన్నారు. పురుగు మందుల విత్తనాలు డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు ఎరువులు అందించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌సి డిడిఎ హరి, ఎడిఎ పి.మాధవి, కరప వ్యవసాయ అధికారి ఎవి.రాజేష్, తాళ్లరేవు వ్యవసాయ అధికారి ఎన్.ప్రశాంతి, కాజులూరు వ్యవసాయ అధికారి వి.అశోక్, టెక్నికల్ ఎఒలు పద్మజారాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రాల సందర్శన

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల పరిధిలోని వేట్లపాలెంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పిబి.ప్రదీప్ కుమార్, ఎడిఎ రాజశేఖర్, ఎఒ మనోహర్‌తో కలిసి వ్యవసాయం ప్రదర్శనా క్షేత్రాలను బుధవారం సందర్శించారు. రైతులకు పలు సూచనలు చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. గింజ పాలు పోసుకునే దశలో ఉన్నందున ప్రదర్శనా క్షేత్రంలో ఒక స్క్వేర్ మీటరుకు ఎన్ని దుబ్బులు వచ్చాయి, ఎన్ని పిలకలు వచ్చాయి అంచనా వేశారు. పొలంలో దోమ ఉధృతి అక్కడ అక్కడా ఉన్నట్టు గమనించారుర. ఈ కార్యక్రమంలో విఎఎ ఎస్‌విఎస్.మనోజ్, రైతులు పంతాడి కన్నమహారాజు, అంగాని వెంకటారాజు, గెడ్డం వెంకటరావు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం, కొత్తపేట

దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా వ్యాపారులు నిబంధనలు విధిగా పాటించి విక్రయాలు జరుపుకోవాలని తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఒ కెవి.ప్రసాద్, ఎస్ఐ జి.వెంకటేశ్వర రావు, విఆర్ఒతో కలిసి తహశీల్దార్ బాణసంచా విక్రయదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాణసంచా మూడు రోజులపాటు అమ్ముకునేందుకు తాత్కాలిక లైసెన్సులు ఇస్తామన్నారు. నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే విక్రయాలు జరపాలన్నారు. ఈ సమావేశంలో ఇఒపిఆర్‌డి కెఎస్.గౌరీ కుమారి,డిటి సుబ్రహ్మణ్యం, ఆర్ఐ,ఎంవి రమణ తదితరులు పాల్గొన్నారు. కొత్తపేట డివిజన్ పరిధిలో బాణసంచా అమ్మకాలకు లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆర్‌డిఒ ఎం.ముక్కంటి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ నిబంధనల మేరకే బాణసంచాను విక్రయించాలన్నారు.

సాకుర్రులో టిడిపి 'బాబు ష్యూరిటీ..'

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రూరల్ మండలం సాకుర్రు గ్రామంలో టిడిపి శ్రేణులు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అమలాపురం మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన ఇంటింటికి తిరుగుతూ టిడిపి అధినేత చంద్రబాబు రూపొందించిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొలమూరి ధర్మపాల్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఎస్ఐ ఆసుపత్రిలో వసతులు మృగ్యం

- వేధిస్తోన్న సిబ్బంది కొరత
- కానరాని మౌలిక వసతులు
- ఇబ్బందులు పడుతున్న కార్మికులు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

అసంఘటిత రంగ కార్మికులకు ఆరోగ్య భరోసా కల్పించాల్సిన ఇఎస్ఐ వైద్యశాలలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కాకినాడరూరల్ మండలంలో అనేక ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థల్లో 30వేల మంది వరకూ కార్మికులు పనిచేస్తున్నారు. కార్మికులతో పాటు, కార్మికుల కుటుంబ సభ్యులకు విస్తతమైన ఆరోగ్యసేవలు అందిచాల్సిన వలసపాకల ఇఎస్ఐ వైద్యశాల సమస్యలతో సతమతమవుతోంది. పర్మినెంట్ వైద్యులు లేక ఇన్‌ఛార్జి వైద్యులతోనే కాలం వెళ్లదీస్తున్నారు. మందులు, సదుపాయాలు సక్రమంగా లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

వైద్యులు లేక బయటే వేచి చూస్తున్న రోగులు

వసతులు అరకొరే...

పరిసర గ్రామాల నుంచి ఇఎస్ఐ వైద్యశాలకు రోజుకు 200 మందికిపైగా రోగులు వైద్యం కోసం వస్తుంటారు. సోమవారం రోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. రోగులకు వైద్యసేవలు అందించేందుకు అందుబాటులో ఇక్కడ వైద్యులు లేరు. మధుమేహ పరీక్షలు, జ్వరం, జలుబు, వంటి వ్యాధులకు వైద్య పరీక్షలు ఇక్కడ సిబ్బందే నిర్వహిస్తున్నారు. ఎక్స్‌రే కావాలంటే బయటకు వెళ్లాల్సిందే. రోగులు కూర్చొనేందుకు కూడా ఇక్కడ కనీసం కుర్చీలు గాని, లేవలేని రోగుల కోసం బెంచీలు, బెడ్లు గాని లేవు. ఉన్న ఒక్క బెడ్డుపై ఇద్దరు, ముగ్గురిని పెట్టి వైద్యం చేయాల్సిన పరిస్థితి. పరిశ్రమల్లో జరిగే ప్రమాద సంఘటనల్లో కార్మికులు గాయపడితే అత్యవసర వైద్యం ఇక్కడ అందక ప్రాణాప్రాయ స్థితిలోకి చేరుకున్న ఘటనలు ఇక్కడ నిత్యకృత్యంగా మారాయి.

ఇన్‌ఛార్జి వైద్యులే దిక్కు

ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అనారోగ్య రీత్యా దీర్ఘకాలిక సెలవు పెట్టి వెళ్లారు. ఈ నేపథ్యంలో సామర్లకోట ఇతరత్ర ప్రాంతాలకు చెందిన వైద్యులను రోజుకొకరిని ఇక్కడ ఇన్‌ఛార్జులుగా నియమించారు. ఇతర ప్రాంతాల నుంచి వైద్యులు వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నారు. సకాలంలో ఆసుపత్రికి చేరుకోలేకపోతున్నారు. వారు సెలవులు పెడితే ఇక ఆరోజు వైద్య సేవలు బంద్ అవుతున్నాయి. దీంతో ఆసుపత్రి సిబ్బందే రోగులకు పరీక్షలు నిర్వహించి సాధారణ మందులు ఇచ్చి పంపుతున్నారు. కొన్ని కేసులను మరో ఇఎస్ఐ ఆసుత్రికి రిఫర్ చేస్తున్నారు.

వలసపాకలో ఇఎస్ఐ ఆసుపత్రి

కార్మికుల డిమాండ్లు ఇవీ...

కార్మికవాడగా అభివృద్ధి చెందిన కాకినాడరూరల్ మండలం, వలసపాకలలో కనీసం 50 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. అన్ని రకాల రక్త పరీక్షలతో పాటు ఎక్స్‌రే, ఇసిజి, అత్యవసర విభాగం నెలకొల్పాలని కోరుతున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి నాలుగు వేల మందికి ఒకరు చొప్పున మరో ఇద్దరు వైద్యులను నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. షిఫ్టుల ప్రకారం 24గంటలు అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఇఎస్ఐలో వైద్య సేవలు సక్రమంగా లేవు

ఇఎస్ఐ ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందడం లేదు. కొన్నేళ్ల క్రితం ఆసుపత్రిలో అన్నింటికీ వైద్య సేవలు అందేవి. ప్రస్తుతం సరిపడా సిబ్బంది లేకపోవడంతో వైద్యం కరువైంది. అన్ని విభాగాలకు చెందిన వైద్యులను నియమించి, వసతులు కల్పించాలి. మండలంలో సుమారు 30వేల మందికి పైగా కార్మికులు ఉన్నారు. వీరితో పాటు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే ఇదే అస్పత్రికి వెళ్లాలి. అయితే సమయానికి వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. ఇన్‌ఛార్జి వైద్యులతో సేవలు సక్రమంగా అందట్లేదు. మౌలిక వసతులూ లేవు. వైద్యం కోసం గంటలతరబడి వేచిచూడాల్సి వస్తుంది.

- మేడిశెట్టి వెంకటరమణ, సిఐటియు నగర ఉపాధ్యక్షులు

యానాం వార్తలు

సిఎం రంగసామిని కలిసిన ఎంఎల్ఎ గొల్లపల్లి

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగసామిని యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ బుధవారం కలిశారు. జిఎస్‌పిసి పరిహారంపై సిఎం సమక్షంలో మత్స్యశాఖ మంత్రి లక్ష్మీనారాయణ, కలెక్టర్ వల్లవన్, ఫిషిరీష్ సెక్రటరీ నెడుంచెయాన్, ఆయా డైరెక్టర్లతో సమావేశం నిర్వహించి చర్చించారు. ప్రధానంగా యానాంలో ఉన్న మత్స్యకారులకు ఒఎన్‌జిసి ద్వారా అందాల్సిన వేట నిషేధ నష్టపరిహారం తక్షణమే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎంను ఎంఎల్ఎ అశోక్ కోరారు. ప్రస్తుతం మొదటి విడతలో కొన్ని పేర్లను విడుదల చేశారన్నారు. మిగిలిన వారిని రెండవ విడత జాబితాలో చేర్చేందుకు ముఖ్యమంత్రి చెప్పారు. యానాంలో ఉన్న మత్స్యకారులు జాబితాను పరిశీలించాలని ఎంఎల్ఎ తెలిపారు. ప్రతి లబ్ధిదారునికీ సాయం అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. రెండు రోజులుగా పుదుచ్చేరిలో సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తన ఉనికి చాటుకోవడానికి ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, మత్స్యకారులందరూ ఈ విషయాన్ని గమనించాలని ఎంఎల్ఎ సూచించారు.

ఉత్సాహంగా జోనల్ స్కూల్ గేమ్స్

స్థానిక రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో జోనల్ స్కూల్ గేమ్స్ బుధవారం ఉత్సాహంగా జరిగాయి. బాలుర విభాగం అండర్-14, 17 క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. అండర్-14 బాలుర విభాగంలో యానాం పబ్లిక్ స్కూల్ ప్రథమ స్థానం సాధించగా రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ద్వితీయ స్థానం పొందింది.అండర్-17 విభాగంలో యానాం పబ్లిక్ స్కూల్ ప్రథమ, రీజెన్సీ జూనియర్ కాలేజ్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. విజేతలను యానాం విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ అభినందించారు. సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ పి.శివప్రకాష్, నక్కల సుబ్బన్న, చింతం రామకృష్ణ, కొప్పనాతి భాస్కర్, ఐవికె.మోహన్, చంద్రశేఖర్, సన్యాసిరావు, వరప్రసాద్, జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాము సత్యనారాయణ పాల్గొన్నారు.

3వ రోజుకు వోచర్ పెయిడ్ ఉద్యోగులు సమ్మె

ప్రజా పనుల శాఖలో పనిచేస్తున్న వోచర్ పెయిడ్ ఉద్యోగులు సమ్మె మూడవ రోజుకు చేరింది. న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె విరమించేది లేదని ఉద్యోగులు స్పష్టం చేశారు. అవసరమైతే కుటుంబ సభ్యులతో కలిసి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం సెక్రటరీ నాగబాబు ఆధ్వర్యంలో యానాంలో ఉన్న వోచర్ పెయిడ్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారు.

హెల్త్ కార్డులను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కుంచే బుల్లియ్య (బాబాయ్) కోరారు. గోపవరం పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ బుల్లియ్య ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వైసిపి నాయకులు నల్లా వెంకన్న బాబు, కుంచే స్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొలిక్కి వచ్చిన గోడి హాస్టల్ గోడు

- రూ.84 లక్షలు కేటాయించిన ప్రభుత్వం
- పనులు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో కనీస మౌలిక వసతులు లేకపోవడంపై హైకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. విద్యార్థులు నేలపై నిద్రపోతున్నారని, అలాంటి పరిస్థితులు ఉంటే మన పిల్లలను అక్కడ చదివించగలమా? అని ప్రశ్నించింది. హాస్టల్ పిల్లలకు మంచాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని చెప్పింది. హాస్టల్స్ పరిస్థితులను మార్పు చేయాలంది. రాష్ట్రంలోని వంద సాంఘిక సంక్షేమశాఖ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న 1.7 లక్షల మంది విద్యార్థులకు మంచాలు, పరుపులు ఏర్పాటుపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలంది.

బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జి అల్లవరం మండలం, గోడి గ్రామంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలురు పాఠశాల/జూనియర్ కాలేజీలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించేలా ఉత్తర్వులు జారీ చేయాలంటూ న్యాయవాది పి బాబ్లీ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణను 4 వారాలకు వాయిదా వేస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్ రఘునందనరావుతో కూడిన ధర్మాసనం ప్రకటించింది. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై నివేదిక సమర్పించాలన్న గత ఆదేశాల మేరకు రాజమండ్రి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి పూర్తి వివరాలు అందజేశారు. పాఠశాలలో మొత్తం 400 మంది విద్యార్థులకు రెండే టాయిలెట్స్ ఉన్నాయని, నేలపైనే విద్యార్థులు నిద్రపోతున్నారని, పరుపులు, మంచాలు లేవని తెలిపారు. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు తక్షణం ఓ సీనియర్ అధికారిని పంపించాలని సాంఘిక సంక్షేమశాఖ కమిషనర్‌ను కూడా గతంలోనే హైకోర్టు ఆదేశించింది.

పిల్ బుధవారం విచారణకు వచ్చినప్పుడు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది సి సుమన్ కల్పించుకుని వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. పాఠశాలలో వసతుల కల్పనకు ప్రభుత్వం రూ.84 లక్షలు మంజూరు చేసిందన్నారు. పిటిషనరు తరఫున సీనియర్ న్యాయవాది సత్యప్రసాద్ వాదిస్తూ.. కోర్టు కల్పించుకున్నాకే ప్రభుత్వంలో కదలిక వచ్చిందన్నారు. ఇదే పరిస్థితుల్లో రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్ ఉన్నాయన్నారు.

వాదనల తర్వాత హైకోర్టు, గోడీ రెసిడెన్షియల్ పాఠశాల కోసం కేటాయించిన రూ.84 లక్షలు సద్వినియోగం చేసేందుకు పనుల పర్యవేక్షించాలని ఇద్దరు ఇంజినీర్లను ఆదేశించింది. పనుల నాణ్యతపై నివేదిక కూడా తెప్పించుకుంటామని తెలిపింది. పనుల ప్రమాణాలకు ఇద్దరు ఇంజినీర్లు బాధ్యత వహించాలంది. పనుల తీరు తెన్నులపై స్టేటస్ రిపోర్టు సమర్పించాలని సాంఘిక సంక్షేమశాఖను ఆదేశించింది. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడాన్ని అభినందించింది. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

గ్రావెల్ అక్రమాలపై పోరాటం సాగిస్తాం...

ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు

ప్రజాశక్తి - మండపేట, కపిలేశ్వరపురం

అక్రమ గ్రావెల్ తవ్వకాలపై పోరాటం కొనసాగిస్తామని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. అంగర పోలీస్ స్టేషన్లో ఉన్న ఎంఎల్ఎ వేగుళ్లను దిశ డిఎస్‌పి మురళీమోహన్ కలిశారు. వీరిద్దరి మధ్య బుధవారం సాయంత్రం వరకు చర్చ జరిగింది. సాయంత్రం అంగర పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వచ్చిన అనంతరం ఎంఎల్ఎ మాట్లాడారు. జగనన్న లే అవుట్లలోకి గ్రావెల్ వేయడానికి అభ్యంతరం లేదని, గ్రావెల్ కొండ దగ్గర నుంచి పంపే లోడు లారీల వివరాలను పోలీస్ స్టేషన్‌కు, డిఎస్‌పికి ఇవ్వాలన్నారు. లారీలు ఎక్కడి నుండి ఎక్కడికి వెళుతున్నాయో తెలిసే విధంగా అన్ని లారీలకు జిపిఎస్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లోడింగ్ వద్ద రిజిస్టర్ ఏర్పాటు చేసి, ఏ లారీ ఎక్కడికి పంపిస్తున్నారో లారీ బయలుదేరిన సమయంలోనే నమోదు చేయాలన్నారు. కలెక్టర్ నియమించిన కమిటీలో ఒకరు లెక్కలన్నీ తెలియజేసే ప్రధాన బాధ్యత ఉంచాలన్నారు. ఇప్పటి వరకు ఎన్ని క్యూబిక్ మీటర్ల గ్రావెల్ తవ్వారో లెక్కలు వేయించి అది ఎక్కడకి పంపించారో వివరాలు బహిరంగంగా ప్రకటించాలన్నారు. ఎస్‌పి, కలెక్టర్ స్పందించి ప్రజలకు జవాబుదారీగా ఉండేలా చర్యలు తీసుకో వాలన్నారు. ప్రజాధనం దోపిడీకి గురికాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

విలేకర్లతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు

లీలాకృష్ణ ఇంటి వద్ద పోలీసు పహరా...

జనసేన ఇన్‌ఛార్జి లీలాకృష్ణ గృహనిర్బంధం

జగనన్న లే-అవుట్ల నిర్మాణాల పేరుతో కేశవరంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అక్రమ మైనింగ్ పాల్పడుతున్నారని, వాటిని పరిశీలించేందుకు సిద్ధమవుతున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగుళ్ల లీలాకృష్ణను ఆయన స్వగహమైన వల్లూరులో రెండవ రోజు బుదవారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఆయన ఇంటి వద్ద పోలీసు పహరా పెట్టారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న అక్రమ అరెస్టులు ,గహ నిర్బంధాలను ఖండించారు. కేశవరంలో ఎలాంటి అక్రమ తవ్వకాలు జరగకపోతే ఇంత మంది పోలీసులతో ఎందుకు హౌస్ అరెస్ట్ చేసి అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, జనసేన పట్టణ అధ్యక్షులు నామాల చంద్రరావు, జనసేన మండపేట మండల అధ్యక్షులు కుంచే దుర్గ ప్రసాద్, కోరుమిల్లి సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, జనసేన నాయకులు ఉండమట్ల రామారావు, చింత శ్రీను పాల్గొన్నారు.

త్వరితగతిన ఇళ్ల స్థలాల అప్పగింతకు చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియను వేగవంతంగా అమలు చేసి, స్థలాలను అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామని కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నాయకత్వం బుధవారం కన్నబాబుని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంపై కేబినేట్ సానుకూలంగా నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎంఎల్‌కు శాలువా కప్పి పూలమాలలు వేసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.నవీన్‌రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ మాట్లాడారు. ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన జర్నలిస్టులు అందరికీ వీలైనంత తొందరగా స్థలాలు ఇచ్చే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. అక్రిడిటియేషన్ ఉన్న వారికే కాకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ స్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ఎంఎల్ఎ కన్నబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి సానుకూల దృక్పథంతో ఉన్నారన్నారు. అందుకే ఇచ్చిన హామీ ప్రకారం రాబోయే ఎన్నికల్లోపు ఇళ్ల స్థలాలను ఇచ్చే విధంగా ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఎంఎల్ఎను కలిసిన వారిలో దాసరి శ్రీనివాస్, రెడ్డి నాయుడుబాబు, బిందాన సురేష్, జి.శోభన్‌బాబు, వల్లూరి నానాజీ, చిరంజీవి, సుధీర్ తదితరులున్నారు.

ఎంఎల్ఎ కురసాలను సత్కరిస్తున్న ఎపిడబ్ల్యూజెఎఫ్ నాయకులు

మహిళలకు పెద్ద పీట

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

వైసిపి ప్రభుత్వంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు అన్నారు. సామర్లకోట పట్టణంలోని ప్రసన్నాంజనేయ స్వామి నగర్‌లోని పార్టీ కార్యాలయంలో బుధవారం మండలంలో మహిళా ప్రజా ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా ప్రజాప్రతినిధులు స్వతహాగా ప్రత్యేక కార్యచరణ రూపొందించుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో మహిళలు పొందిన లబ్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. దీని కోసం కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్మన్ ఆవాల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఉచిత విద్య, ఉపాధి, వైద్యం

ప్రజాశక్తి-రామచంద్రపురం

బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకొస్తే అందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి కల్పిస్తామని, ప్రతి దళిత కుటుంబానికి ఎకరం పంటభూమి అందజేస్తామని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బక్కా పరంజ్యోతి హామీ ఇచ్చారు. ద్రాక్షారామంలోని గాంధీనగర్ రోడ్డులో బుధవారం ఏర్పాటు చేసిన బహుజన రాజ్యాధికార సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉపాధి లేక పలువురు యువకులు చదవడం దండగని కూలి పని చేసుకుంటున్నారన్నారు. అనేక వేలమంది చదువుకున్నా నిరుద్యోగులుగా తిరుగుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ఆపివేసిందన్నారు. ఈ సభలో పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి సుబ్రమణ్యం, రాష్ట్ర కో ఆర్డినేటర్ చంద్రసేన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యం, కొల్లపు కామేశ్వరరావు, చినబాబు, కె.నాగరాజు పాల్గొన్నారు.

పూర్తి స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

ప్రజాశక్తి - ఆలమూరు

రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని సర్పంచ్ గుణ్ణం రాంబాబు అన్నారు. మండలంలోని గుమ్మిలేరు రైతు భరోసా కేంద్రంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఇఒ బోడా వెంకటేశ్వరరావు, రెడ్డి నారాయణరావు, పథ్వి, సచివాలయ కార్యదర్శి పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

గరగ త్రినాధ రావు, తండ్రి : వెంకట సత్యనారాయణ, ఇంటి నెం.2-208-13, శాంతినగర్, నిడదవోలు, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా అను నేను ప్రమాణముపై తెలియజేయునది ఏమనగా,

నాకు చెందిన నా పేరున ఉన్న వ్యవసాయ భూమికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ 1) డాక్యుమెంట్ నెం.461/1987 మరియు 2) డాక్యుమెంట్ నెం.605/1989 నెంబర్లు గల ఒరిజినల్ డాక్యుమెంట్సు తేది.09-04-2023 తారీఖున పెద్దేవం గ్రామంలో వేము ఇల్లు మారుచున్నప్పుడు పోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. కాబట్టి నా యందు దయవుంచి ఏలిన వారు పోయిన మా ఒరిజినల్ డాక్యుమెంట్స్‌ను పరిశీలించి మాకు ఇప్పించలరని కోరుచున్నాను.

In the Court of the Vth Addl. District Judge, Rajahmundry
E.P. 288/2021 in A.C.JB ACP 172/2016

Between:
M/s. IndusInd Bank Ltd, Rep. by its GPA Holder, Rajamahendravaram ...DHr
AND
1. Dakamuri Sattibabu, S/o. Pakeer, D.No. 2-92, Jaddangi Village, Rajavommangi Mandal, Alluri District.
2. Vasamsetti Manikyala Rao ...JDr's 1 & 2

పై నంబరు గ్రంధములో 1వ JDR కు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున **ది. 10-11-2023 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి సదరు గ్రంథములో ఆక్షేపణలు పై నెంబరు కోర్టులో తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు గ్రంధము మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానిందచెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పి.వి.వి.ఎస్.బి.రాజు
DHR తరఫు న్యాయవాది
రాజమండ్రి
రాజమండ్రి
8-11-2023
సెల్:9948876087

ప్రకటన

మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, పిఠాపురం
డి.ఓ.పి. నెం. 99/2023

మధ్యన:
శ్రీమతి తిరగటి యామిని అనే రేవు యామిని -పిటీషనర్
మరియు
తిరగటి శివ -రెస్పాండెంట్

టు:
తిరగటి శివ, లారీ డ్రైవర్, వయస్సు 32 సం॥లు, తండ్రి: (లేటు) మల్లేశ్వరరావు, వెంగళరావు కాలనీ, ఏలేశ్వరం, ఏలేశ్వరం మండలం.

పై నెంబరు గల పిటీషన్‌లో పైన తెలుపబడిన కోర్టులో మీరు రెస్పాండెంట్ అయివున్నారు. కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలుపబడినది ఏమనగా, పైన తెలుపబడిన కోర్టు వారు మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున **ది. 21-11-2023వ సం॥రం తేదీని** పై కేసులో మీకు వాయిదా అయివున్నది. కావున ఆ రోజున **ఉదయం 10.30 ని॥లు** మీరు ప్రత్యక్షముగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని వచ్చి మీకు ఏవిధమైన ఆక్షేపణలు ఉన్నా తెలుపవలెను. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రచురించడమైనది)
వాయిదా తేది: 21-11-2023

ఆళ్ళ మెహర్ సుధీర్
గుబ్బల పి.వి.సత్యనారాయణ
అడ్వకేట్స్, పిఠాపురం, కాకినాడ జిల్లా
సెల్: 9494953051

స్థిరాస్థి బహిరంగ వేలము ప్రకటన

In the Court of the Addl. Junior Civil Judge :: Peddapuram
E.P.20/2021, O.S.160/2019

Between:
కొమరగిరి అయ్యారావు ...డి. హెచ్. ఆర్.
AND
పెమ్మనబోయిన చంద్రలక్ష్మి -జె.డి. ఆర్.

పై నెంబరు అమలు గ్రంధములో వారంటు బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ చూపిన స్థిరాస్థి పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ప్రాంగణంలో కోర్టు వారి షరతుల ప్రకారం **ది.23-11-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయతూ బహిరంగముగా వేలము వేయుదురు.** కావలసిన వారు కోర్టు వారి వద్దకు వచ్చి వేలము పాటలో పాల్గొని పాడుకొని క్రయము పొందవచ్చును. వివరములు కోర్టు వారి ఆఫీసులో లభించును లేదా డిహెచ్‌ఆర్ అడ్వకేట్ ఆఫీసు దగ్గర గాని లభించును. పాటలో హెచ్చు పాటదారు పాట సొమ్ము చెల్లించిన పిదప గడువులోగా సేల్ సర్టిఫికెట్ తీసుకుని గడువులోగా ఆస్థి అప్పగింత పొందవలెను. వేలము కొనసాగించుటకు, నిలుపుదల చేయుటకు శ్రీ కోర్టు వారికి హక్కులు కలవు.

షెడ్యూలు: పూర్వపు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, ఎస్.ఆర్.ఓ.లో చేరియున్న జగ్గంపేట గ్రామ పంచాయితీ బోర్డుకు చెందిన సీతానగరం గ్రామం తాలూకు జిరాయితీ పల్లం స.నెం. 72/1ఎ2రు పూరా య.1-15ట్లులో పడమర వైపు భాగం య.0-40 సెంట్లు లేక (0.161 హె) భూమికి హద్దులు:
తూర్పు: అల్లం బుల్లమ్మ అండ్ పెద్దాడ లక్ష్మి గార్ల భూమి. దక్షిణం: మింగి అప్పారావు గారి భూమి. పడమర: కుదప దానయ్య గారి భూమి. ఉత్తరం: నాగమణి గారి భూమి.

సదరు హద్దుల మధ్యస్తమైన య.0-40 సెంట్లు పల్లం భూమి ఇందలి మామూలు మార్గములు మామూలు నీటి వనరులు ఇందలి మాకు గల సమస్త ఈజిమెంటు హక్కులతో.

డి. హెచ్. ఆర్ విలువ : రూ. 1,50,000/-
అమీనా విలువ : రూ. 4,00,000/-
జె. డి. ఆర్ విలువ :

జి.సత్యనారాయణ
జి.వినయ్ తేజ
అడ్వకేట్స్, పెద్దాపురం.
సెల్: 95732 63333